క్లుప్తంగా

టీటీడీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి ఏడో వార్డు చింతాడ గ్రామంలోని కోదండరామస్వామి ఆలయం ప్రాంగణలో ఈ నెల తొమ్మిదో తేదీన టీటీడీ ఆధ్వర్యంలో వేదపండితులు ధర్మపురి గౌరీశంకరశాస్త్రిచే పంచాంగ శ్రవణం జరగనుంది. ఈ విషయాన్ని టీటీడీ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎం.లలితామణి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆ గ్రామంలో బ్యానర్‌తో ప్రచారం నిర్వహించారు. ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు హాజరు కావాలని సూచించారు.

ఏకలవ్య పాఠశాల ప్రవేశ పరీక్ష వాయిదా

పాతపట్నం: మెళియాపుట్టి ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతి, బ్యాక్ లాగ్ ఖాళీలు 7, 8, 9 తరగతుల్లో ప్రవేశానికి సంబంధించి ఈ నెల 13వ తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ ఎం.రాధాక్రిష్ణ శుక్రవారం తెలిపారు. పాతపట్నం రైల్వేస్టేషన్ సమీపంలో యువత శిక్షణ కేంద్రం (వైటీసీ)లో నిర్వహిస్తున్న మెళియాపుట్టి ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఆరో తరగతిలో చేరేందుకు 13వ తేదీన పరీక్ష జరగాల్సి ఉండగా...దీన్ని ఈనెల 20 తేదీన నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మార్పును విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి


డ్యాన్స్ చేస్తున్న కళాశాల విద్యార్థినులు

నరసన్నపేట: విద్యార్థుల్లో క్రమశిక్షణ ముఖ్యమని డాక్టర్ గొలివి మోహనరావు అన్నారు. స్థానిక జ్ఞానజ్యోతి స్కూల్ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. అలాగే స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫేర్‌వెల్ కూడా శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసాదరావు విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శలో రెడ్డి శాంతి తదితరులు

పాతపట్నం: పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎంఎస్‌ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకొల వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం వెంకటరమణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, మండల కార్యదర్శి జి.రాము, సీహెచ్‌సీ డైరెక్టర్ మజ్జి వరదరాజులు, నాయకులు పనుకు మోహన్, త్రినాథరావు, మురళీధరరావు ఉన్నారు.

వాహనాల తనిఖీ


వాహనం వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్న సీఐ ప్రసాదరావు

సారవకోట: మండల కేంద్రం సారవకోటలో నరసన్నపేట సీఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. వాహనాల వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నగదు, మద్యం సరఫరాను నిరోధించేందుకు ఎక్కిడిక్కడే వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు


మాట్లాడుతున్న సీఐ వేణుగోపాలరావు

కొత్తూరు: ఎన్నికల కోడ్ ఉల్లంఘించేవారిపై చర్యలు తప్పవని స్థానిక సీఐ ఆర్.వేణుగోపాలరావు అన్నారు. కుంటిభద్ర గ్రామస్తులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదన్నారు. ఎస్సై ఎంఏ అహ్మద్ ఉన్నారు.

అందరికీ న్యాయం చేశాం..
ఆదరించండి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు
- ప్రజల నుంచి అనూహ్య స్పందన


ఆమదాలవలస రూరల్: తమ్మయ్యపేట గ్రామంలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతి ఇస్తున్న మహిళ


పాతపట్నం: శాంతినగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస రూరల్: గడిచిన ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల వారికి న్యాయం జరిగిందని నాయకులు అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను చేరువ చేశామని చెప్పారు. అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమదాలవలస మండలంలోని కలివరం గ్రామ పంచాయతీ పరిధి కలివరం, తమ్మయ్యపేట, కంచరావువానిపేట, ఫీర్‌సాహెబ్‌పేట, ముద్దాడపేట గ్రామాల్లో స్పీకర్ తమ్మినేని శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గడిచిన ఐదేళ్ల పరిపాలనలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు గురుగుబెల్లి గిరి, పైడి మురళి, పైడి ఏకాంబరావు, కంచరావు గిరి, చింత జగన్నాథం, కంచరావు రమేష్ ఉన్నారు.

పాతపట్నం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధి శాంతినగర్, రామ్‌నగర్‌లలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు లింగాల ఉషారాణి, పార్టీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కార్యదర్శి జి.రాము, ఆస్పత్రి డైరెక్టర్ వరదరాజులు, ఎంపీటీసీ సభ్యులు కె.యరకయ్య, పి.రేణుక, పార్టీ నాయకులు శిర్ల జోగారావు, పనుకు మోహన్, సీహెచ్ త్రినాథరావు, రాజు, ఎస్.ప్రభాకరరావు, కర్రన్న, నరేష్, జానకమ్మ, సుందరావు, నేతాజీ, సుధా, రామారావు ఉన్నారు.

జలుమూరు: రాజన్న రాజ్యంకే పట్టం కట్టేందుకు అన్నివర్గాల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని బీసీ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. కొమనాపల్లి, బొడ్డపేట పంచాయతీ పరిధి కత్తెరివానిపేట, వైఎస్సార్ జంక్షన్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో స్వర్ణయుగంలా పాలన సాగిందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణి, మండల అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు పి.రాజప్పలనాయుడు, మండల సలహాదారు పైడి విఠలరావు, స్థానిక నాయకులు అంపోలు తిరుపతిరావు, మెండ కృష్ణరావు, రేగాన శ్యామ్‌కుమార్, బగ్గు గౌతమ్, మూకళ్ల సత్యం, జుత్తు నేతాజీ, ధర్మాన జగన్, ధర్మాన రమణమూర్తి, కె.హరిప్రసాద్, కరణం గణపతి, రావాడ చందనబాబు, తంద్యేలాసుధబాబు ఉన్నారు.

పాతపట్నం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి శ్రావణ్‌కుమార్ అన్నారు. తెంబూరు గ్రామంలో మార్నింగ్ వాక్‌కు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అబద్ధపు హామీలు, మాయమాటలు చెప్పే టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. తన తల్లి రెడ్డి శాంతిని, ఎంపీ అభ్యర్థి పెడాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బెనియా వెంకటరమణ, రొణంకి అన్నారావు, పార్టీ నాయకులు తిరుపతి, ఎర్ర ఈశ్వరావు, నరేష్, రేవతి రమణ రావు, చంటి, సీహెచ్ గిరిబాబు, సత్యనారాయణ, బెనియా డిల్లీ, నూతన ప్రసాద్, క్రిష్ణ, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.


జలుమూరు: బొడ్డపాడులో ప్రచారం నిర్వహిస్తోన్న కృష్ణచైతన్య తదితరులు


పాతపట్నం: తెంబూరులో ప్రచారం చేస్తున్న శ్రావణ్ కుమార్

జగనన్నతోనే పేదలకు అభ్యున్నతి

కొత్తూరు: సంక్షేమ ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ అన్నారు. మేము సిద్ధం-మాబూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కొత్తూరులో ఎన్నికల ప్రచారం చేశారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజ దాస్, జిల్లా వ్యవసాయ శాఖ సలహామండలి సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, నాయకులు కుంచాల రాంబాబు, వనుము లక్ష్మీనారాయణ, అగతమూడి నాగేశ్వరరావు, గార రాజులు నాయుడు, వై.ధర్మారావు, సాధుబాబు, గంధవరపు నాగేంద్ర, బాలకృష్ణ, పి.గోపాలు, బి.రామకృష్ణ, తిర్లింగి కృష్ణమోహన్, లొతుగెడ్డ రవి, పి.నాయుడు, చల్ల రవికిరణ్ ఉన్నారు.


కొత్తూరు: ఎన్ఎన్ కాలనీలో వృద్ధుడితో మాట్లాడుతున్న ఓం శ్రీకృష్ణ


సారవకోట: వృద్ధురాలికి ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న కృష్ణ చైతన్య

సారవకోట: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన పేదల ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య ప్రజలను కోరారు. దాసుపురం, పాతూరు, ధర్మలక్ష్మీపురం, నౌతళ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హత కల్గిన ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందించిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సచివాలయ జేసీసీ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు పల్లి శ్రీహరి, కొండాల బాబూరావు, జన్ని అనిరుద్రుడు, బాడాన కృష్ణారావు, శంకరబాబు, పార్టీ ప్రచార కార్యదర్శి నిక్కు రాజశేఖర్, నాయకులు వరుదు దేవీప్రసాద్, కాళ్ల సింహాచలం, పల్లి రవి, పల్లి జీవరత్నం, సాయి, యాళ్ల శ్యామసుందరరావు, వెలమల సింహాచలం, కోరాడ అప్పయ్య, మామిడి కాంతారావు, తంగి రమణ, మెండ రామకృష్ణ, నిక్కు కృష్ణారావు, రావాడ బాస్కరరావు, రెడ్డి పాపయ్య, పొన్నాన మోహనరావు ఉన్నారు.

సిబ్బంది బాధ్యతగా ఉండాలి

- ఆర్వో రామ్మోహనరావు


సెక్టోరియల్ అధికారులకు సూచనలు చేస్తున్న రామ్మోహనరావు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందును సెక్టోరియల్ అధికారులు మరింత బాధ్యతగా ఉండాలని నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో రామ్మోహనరావు అన్నారు. పోలింగ్ కేంద్రాల గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 34 మంది సెక్టోరియల్ ఆఫీసర్లను ఎన్నికల కమిషన్ నియమించగా.. వారితో ఆర్వో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిల్లో పోలింగ్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ఉండేటట్టు చూడాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు ఉండాలన్నారు. వీటి గురించి ఇప్పటి నుంచే సెక్టోరియల్ ఆఫీసర్లు దృష్టి పెట్టాలన్నారు. విద్యుత్, మరుగుదొడ్లు, వెలుతురు, అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. ప్రతి సెక్టోరియల్ ఆఫీసర్‌కు కొన్ని పోలింగ్ కేంద్రాల బాధ్యతలను అప్పగించామని చెప్పారు. తహసీల్దార్ కనకరావు ఉన్నారు.

‘వ్యాపారులను కించపరచడం తగదు’


మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: వ్యాపారులను గంజాయి స్మగ్లర్లుగా భావించి రావులపాలెం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడటాన్ని నరసన్నపేటకు చెందిన కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు తీరుమార్చుకోవాలన్నారు. శుక్రవారం సాయంత్రం కళింగ కోమట్ల కార్పొరేషన్ డైరెక్టర్ పి.సాయిప్రసాద్, కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు కేసీహెచ్‌బీ గుప్త, పి.కృష్ణ ప్రసాద్‌లు మాట్లాడుతూ.. చంద్రబాబు మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యాపారులను ఈ విధంగా కించపరడం సరైంది కాదన్నారు. మొదటి నుంచీ వ్యాపార వర్గాలు అంటే టీడీపీకి గిట్టదన్నారు. ఎప్పుడూ వారిపై నిందలు వేయడం ఆ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. ఒక పార్టీ అధినేత అలా మాట్లాడితే కిందిస్థాయి నాయకులు వ్యాపారులను ఎలా గౌరవిస్తారని ఆందోళన చెందారు. చంద్రబాబు మాటలకు రావులపాలెంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారని గుర్తు చేశారు.

19 మంది వలంటీర్ల రాజీనామా


సరుబుజ్జిలి: కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న దృశ్యం


ఎల్.ఎన్.పేట: రాజీనామా పత్రాలు చూపిస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామసచివాలయం పరిధికి చెందిన 19 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. అందుకు సంబంధించిన పత్రాలను సచివాలయ కార్యదర్శి బుడుమూరు అప్పలనాయుడుకు శుక్రవారం అందించారు చంద్రబాబు కూటమి వ్యవహరించిన తీరుకు నిరసనగా తమ విధులకు రాజీనామాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఎల్.ఎన్.పేట: మిరియాపల్లి గ్రామ సచివాలయం పరిధికి చెందిన 11 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను గ్రామ సచివాలయం కార్యదర్శి జయమోహన్ పాడికి అందజేసినట్టు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో సింహాచలం, యుగంధర్, త్రినాథ్, తేజ, దమయంతి, గౌతమి, ఈశ్వరమ్మ, రొహిణి, సంతోషి, లావణ్య, రామలక్ష్మి ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గెలిపించేందుకు సైనికుల్లా పని చేస్తామని చెప్పారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ జి.ఆర్.రాధిక

సారవకోట: ఎన్నికల వేళ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జీఆర్ రాధిక సూచించారు. శుక్రవారం ఆమె మండలంలోని అలుదు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. దీంట్లో భాగంగా పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు, పరిసరాలు, ర్యాంపు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తనిఖీ కేంద్రాలలో వాహనాలను పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ఆమెతో పాటు టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి, పాతపట్నం సీఐ ప్రసాదరావు, ఎస్ఐ అప్పారావు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రాధిక

నరసన్నపేట: మండలంలోని జమ్ము పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక కేంద్రాల గురించి సీఐ ప్రసాదరావును అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. బైండోవర్ కేసులపై సూచనలు చేశారు. నిష్పక్షపాతంగా పోలీసులు వ్యవహరించాలని ఎస్సై అశోక్‌బాబును ఆదేశించారు.


సారవకోట: అలుదు పోలింగ్ కేంద్రం పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక


నరసన్నపేట: జమ్ము పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రాధిక

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ

పాతపట్నం: ఒడిశా-ఆంధ్ర సరిహద్దు చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న తీరును గమనించారు. విధుల్లో ఉన్న సిబ్బంది గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికలు ముగిసేంతవరకు చెక్‌పోస్ట్‌ల్లో నిరంతరం 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ముందుగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (24 పోలింగ్ బూత్)పరిశీలించారు. ఆయనతో పాటు టెక్కలి డీఎస్పీ డి.బాలచంద్రరెడ్డి, పాతపట్నం సీఐ నల్లి సాయి, ఎస్సై మహమ్మద్ యాసీన్ ఉన్నారు.


పాతపట్నం: చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ చేస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక

తమ్మినేనికి పట్టం కట్టండి


ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్

సరుబుజ్జిలి: ఆమదాలవలస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ కోరారు. బూర్జ మండలం మామిడివలస గ్రామంలో శుక్రవారం ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు.

ఓటు హక్కుపై అవగాహన

ఆమదాలవలస రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో విలువైన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. దూసి, గాజులకొల్లివలస, శ్రీహరిపురం గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటును అమ్ముకోకుండా నిజాయితీగా ఓటు వేయాలని అన్నారు. ఓటును వజ్రాయుధంలా ఉపయోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు అండగా నిలవాలన్నారు. ర్యాలీలో వెలుగు సిబ్బంది, స్వయం శక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.



దూసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

భయపెడుతున్న వాహనాలు!


అధిక లోడ్‌తో రద్దీగా ఉండే ప్రాంతంలో వెళ్తుతున్న లగేజీ ఆటో

టెక్కలి రూరల్: టెక్కలిలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్తూ స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నారు. అలాగే లగేజీ వాహనాలపై వివిధ వస్తువులను పరిమితికి మించిన లోడ్‌తో తీసుకెళ్తుండడంతో ప్రమాదాలు సంభవిస్తాయోనని భయపడుతున్నారు. పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

పింఛన్ కష్టాలు!

మెళియాపుట్టి: పింఛన్ల కష్టాలు అవ్వాతాతలను వెంటాడుతున్నాయి. వలంటీర్ల సేవలు అందుబాటులో ఉన్నప్పుడు ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటి వద్దే డబ్బులు తీసుకునే లబ్ధిదారులు.. టీడీపీ నాయకుల పుణ్యమాని సచివాలయాలకు మండుటెండలో వెళ్లి అక్కడ నిరీక్షించాల్సి వస్తుంది. మెళియాపుట్టి మండలం గొప్పిలి గ్రామంలో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో వృద్ధులు నిరీక్షించడం కనిపించింది.


సచివాలయం వద్ద నిరీక్షిస్తున్న వృద్ధులు

రెండు కిలోమీటర్లు నడవాలి


పింఛన్ కోసం గ్రామ సచివాలయానికి వెళ్లాల్సి వస్తుంది. గతంలో ఇంటి వద్దే ఉదయాన్నే వలంటీర్ పింఛన్ మొత్తం అందించేవారు. ఇప్పుడు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయానికి వెళ్లాల్సి వస్తుంది.

– బోగి నర్సమ్మ, కొత్తూరు

మరొకరి తోడుతో వచ్చాను..


పింఛన్ కోసం సచివాలయానికి వెళ్లేందుకు మరొకరి తోడు అవసరమైంది. ఎండలో ఇబ్బంది పడ్డారు. వలంటీర్ల ద్వారానే పింఛన్ అందించాలి.

– సొండి అంకమ్మ, కొత్తూరు

జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం


మిరియాపల్లి బూత్ కమిటీ సభ్యులతో నాయకులు

ఎల్.ఎన్.పేట: వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు, పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించేందుకు మనమంతా సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ నాయకులు రెడ్డి రామారావు, పెనుమజ్జి విష్ణుమూర్తి, కొల్ల కృష్ణ పిలుపునిచ్చారు. మిరియాపల్లి, వాడవలస గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం అయ్యారు. బూత్ కమిటీ సభ్యులు మరింత కీలకంగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నాయకులు ఉకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరావు, కింతలి చిరంజీవి, శిమ్మ సాంబశివరావు, ఎర్ర జనార్దన, ఈగల చిన్నారావు ఉన్నారు.